క్లుప్తంగా

చికిత్స పొందుతూ...

నరసరావుపేట టౌన్: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ వీరేంద్రబాబు గురువారం తెలిపారు. ఇస్లాంపేటకు చెందిన గట్టు శ్రీలత (36) పదేళ్ల క్రితం భర్త చనిపోవడంతో వంట పనులు చేసు కుంటూ జీవిస్తోంది. ఆమెకున్న ఇద్దరు పిల్లలు బెంగళూరులోని అమ్మమ్మ వద్ద ఉంటూ చదు వుకుంటున్నారు.. ఒంటరితనాన్ని భరించలేక గత నెల 24వ తేదీ ఎలుకల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనిం చిన స్థానికులు ఆమెను గుంటూరు తరలిం చగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది.

లింగాకర్షక బుట్టల పంపిణీ

చిలకలూరిపేటటౌన్: గులాబిరంగు పురుగు నివారణకు మగ రెక్కల పురుగులను పెద్ద మొత్తంలో బుట్టలలో బంధించి ఆడరెక్కల పురుగుల ద్వారా సంతానోత్పత్తిని తగ్గించ వచ్చని వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ వీవీ విజయలక్ష్మి చెప్పారు. గురువారం మండ లంలోని కావూరు గ్రామంలో ఆత్మ ఆధ్వర్యం లో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయా ధికారి ఐ మురళి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ పి రామాంజనేయులు, జిల్లా వనరుల కేంద్రం డీడీఏ ఎస్ శివకుమారి, నరసరావుపేట ఏడీఏ మస్తానమ్మ, టి శ్రీలత పాల్గొన్నారు.

ఘనంగా మందిర ప్రతిష్ట

నాదెండ్ల: చిరుమామిళ్ళ గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన మేరిమాత మం దిర ప్రతిష్ట కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక విచారణ గురువు మార్క్వెవర్, తెనాలి ఫాస్టర్ శివయ్య, యడ్ల పాడు ఫాస్టర్ సుభాష్ చంద్రబోస్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. గోల్కొండ గ్రూపు సంస్థల చైర్మన్ నడికట్టు రామిరెడ్డి, సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరె క్టర్ గాదె సుజాత, నాదెండ్ల సొసైటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి కోటిరెడ్డి, యన్నం రవీం ద్రారెడ్డి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విరాళాలు అం దించిన యన్నం రవీంద్రారెడ్డి కుటుంబీకులను ఫాస్టర్లు అభినందించారు. భారీ అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొం డెద్దు జగన్నాధరెడ్డి, శ్యామల వెంకటరెడ్డి, మేకల రామిరెడ్డి, భవనం శ్రీనివాసరెడ్డి, యన్నం శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ బ్రహ్మరెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సహాయం

చిలకలూరిపేటటౌన్: స్కేటింగ్‌లో ప్రతిభ చూపించి పట్టణానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆర్యవైశ్య విద్యానిధి కన్వీనర్ పొట్టి శ్రీరాములు చెప్పారు. గురువారం పట్ట ణంలోని సంస్థ కార్యాలయంలో స్కేటింగ్ క్రీడాకారుడు తేజేష్‌కు ఆర్థిక సహాయం అంద జేశారు. త్వరలో చైనా దేశంలో జరిగే ఏషియన్ క్రీడల్లో పాల్గొంటున్న సందర్భంగా ఆర్థిక సహాయం రూ. 20 వేలు అందజేశారు. కార్యక్ర మంలో వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు సత్యనారాయణ, కృష్ణుడు, వెంకట్రావు తదిత రులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

రొంపిచర్ల: మండలంలో గోగులపాడు గ్రామం లో గల తెలుగు బాప్టిస్ట్ చర్చిలో గురువారం మండల పాస్టర్ల సంక్షేమ సహవాస సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పాస్టర్లు వారి సంక్షేమము గురించి చర్చించుకున్నారు. అనంతరం మండల పాస్టర్ల సంక్షేమ సహవాస సంఘం నూతన కార్యవర్గ మును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పి.జీవానందం, వైస్ ప్రెసిడెంట్ గా ఎం.క్రాంతి, సెక్రటరీగా జి.నిర్మలమ్మ, వైస్ సెక్రటరీగా ఎం.ప్రభుదాసు, ట్రెజరర్‌గా ఎస్. ఆదాం, వైస్ ట్రెజరర్‌గా ఎ.దేవదానం, సలహా దార్లుగా కె.పద్మ, కె.యాకోబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి.విజయకుమార్, ఎం.పాల్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని పాస్టర్లు అభినందించారు.

పోటీతత్వాన్ని అలవర్చుకోండి

నాదెండ్ల: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పోటీ తత్వంతో మంచి మార్కులు సాధించి గ్రామా నికి, చదువుకున్న పాఠశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవాలని విద్యాదాత, గోల్కొండ గ్రూపు సంస్థల చైర్మన్ నడికట్టు రామిరెడ్డి చెప్పారు. చిరుమామిళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం సందర్శించా రు. పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయు లతో మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం మల్లవరపు సుందరరావు పాల్గొన్నారు.

దుర్వినియోగం చేయరాదు

చిలకలూరిపేటటౌన్: విద్యార్థులునోటు పుస్తకా లను వృథా చేయరాదని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఐటీసీ, అసిస్ట్ ఆధ్వ ర్యంలో వెల్‌బీయింగ్ ఔట్ ఆఫ్‌వేస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఒక టన్ను కాగితం తయారు చేయటానికి 20 చెట్లను ఉపయోగిస్తా రని తెలి పారు. కార్యక్రమంలో అసిస్ట్ డైరెక్టర్ జాష్టి రం గారావు, స్కూల్ డైరెక్టర్ దండా పవన్ తదిత రులు పాల్గొన్నారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోండి

శావల్యాపురం: జాతీయ గ్రామీణ జీవనోపా దుల మిషన్ ద్వారా స్వయం సంఘాల్లోని మహిళ సభ్యులు అభ్యున్నతికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన చర్యలు తీసు కున్నట్లు డీఆర్‌డీఏ కార్యాలయం డీపీయం బొ ల్లెపల్లి శ్రీలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో జాతీయ మిషన్ పథకంలో భాగంగా గ్రామస మాఖ్యా సంఘాల్లోని ప్రతినిధులకు యానిమే టర్లు శిక్షణా తరగతులు నిర్వహించారు.

మీ బిడ్డ అమరుడమ్మా..

- అవయవ దానం ద్వారా ఐదుగురికి కొత్త జీవితాలు ప్రసాదించాడు
- కట్టా కృష్ణ కుటుంబ సభ్యులకు మంత్రి విడదల రజిని పరామర్శ

చిలకలూరిపేట: అవయవదానం ద్వారా ఐదుగురికి కొత్త జీవితాలు ప్రసాదించిన మీ బిడ్డ అమరుడని మంత్రి విడదల రజిని చెప్పారు. పట్టణం శాంతిన గర్‌లో నివాసం ఉండే కట్టా రాజు, మల్లేశ్వరి దంప తుల పెద్ద కుమారుడు కట్టా కృష్ణ (18) సెప్టెంబర్ 23వ తేదీన కళాశాల బస్సు కోసం వేచి చూస్తున్న సమయంలో ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ 26 తేదీన బ్రెయిన్ డెడ్‌కు గురయ్యాడు. అతని అవయవాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. పట్టణంలోని శాంతినగ ర్‌లో ఉన్న వారి నివాసానికి మంత్రి విడదల రజిని గురువారం వెళ్లి కట్టా కృష్ణ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలి పారు. అవయవదానానికి అంగీకరించటం ద్వారా పెద్ద మనసు చాటుకున్నారని, మీ వల్ల ఐదుగురికి కొత్త జీవితాలు లభించాయని ప్రశంసించారు.



కట్టా కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి విడదల రజిని

సురక్ష శిబిరాల లక్ష్యం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

వేర్వేరు ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

యడ్లపాడు: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు పేదలందరికీ ఎం తో మేలు జరుగుతుందని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు షేక్ కరీమూన్, గౌరు లక్ష్మయ్య, ఎం పీటీసీ వీరరాఘవయ్య తెలిపారు. మండలంలోని లింగారావుపాలెం గ్రామ సచివాలయం ప్రాంగణం లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంట లకే సురక్ష వైద్యశిబిరానికి లింగారావుపాలెం, మైద వోలు గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శిబిరంలో యడ్లపాడు పీహెచ్‌సీ వైద్యులు ఆర్.గోపీ నాయక్, పి.రమ్మతసాయి, పి.పూజిత, బి.ప్రతాప్, ఎ.సంతోష్‌కుమార్ పాల్గొని వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 416 మంది రోగులకు వివిధ రకాల రోగనిర్ధారణ పరీక్షలను నిర్వహించి చికిత్సలు అందించారు. అనంతరం ఉచితంగా మందులు అందించారు. కళ్లకు సంబంధించిన సమస్యపై 110 మంది పరీక్షలు చేయించుకున్నారు. కంటి పరీక్షల అనంతరం కొందరికీ కళ్లజోళ్లు అవస రమైనట్లు గుర్తించి వారి పేర్లను నమోదు చేసుకు న్నారు. త్వరలోనే వారికి కళ్లజోళ్లను ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే గతంలో చూపించుకున్న వృద్ధుల కు కళ్లజోళ్లను ఎంపీడీవో వై.హనుమారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు ఇదే శిబిరంలో పంపిణీ చేశారు. మెరుగైన చికిత్సకు, అలాగే ఆపరేషన్ల కోసం 73 మంది రోగుల్ని గుర్తించిపై ఆసుపత్రులకు సిఫార్సు చేసినట్లు వైద్యులు తెలిపారు. సురక్ష శిబిరంలో రిఫ రల్ చేసిన కేసుల్ని ఆరోగ్యశ్రీ ద్వారా పెద్ద ఆసు పత్రుల్లో మెరుగైన వైద్యం, సర్జరీలు ఉచితంగానే చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇదే శిబిరం లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో పౌష్టికా హారం వంటకాల తయారీపై ప్రదర్శన ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం, బాలబాడిలో చదివించే విద్యాసామాగ్రిని ప్రదర్శనలో ఉంచి తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో పీహెచ్‌సీ సీహెచ్‌వో ఎస్ పున్నారావు, సూపర్‌వై జర్ వి.రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఐసీడీఎస్ సొలససెక్టార్ సూపర్‌వైజర్ ఎం జోజ మ్మ, స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఆశాలు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



ఇర్లపాడులో వృద్ధుడికి కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న నాయకులు, అధికారులు



ఇర్లపాడులో జనరల్ వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ధీరజ్

ఇర్లపాడులో 273 మందికి వైద్య పరీక్షలు

నాదెండ్ల: ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించి సామాన్యుడికి సైతం కార్పొరేట్ వైద్యాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మో హన్‌రెడ్డి అందిస్తున్నారని ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు చెప్పారు. మం డలంలోని ఇర్లపాడు సచివాలయం పరిధిలోని అమీన్ సాహెబ్‌పాలెం, అప్పాపురం, ఇర్లపాడు గ్రామాలకు సంబంధించి గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య క్యాంపు నిర్వహించారు. నాదెం డ్ల, గణపవరం పీహెచ్‌సీల వైద్యులు సాయిశ్వేత, కవిత అనసూయదేవితో పాటూ కాటూరి మెడికల్ వైద్యశాల వైద్య నిపుణులు డాక్టర్ అవినీష్, డాక్టర్ ధీరజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 273 మం దికి 14 రకాల పరీక్షలు నిర్వహించి 105 రకాల మం దులు ఉచితంగా అందించారు. వీటితో పాటూ ఈసీజీ, వైఎస్సార్ కంటి వెలుగు పరీక్షలు నిర్వహిం చారు. కళ్ళజోళ్లు పంపిణీ చేశారు. 16 మందికి మెరు గైన వైద్యం కోసం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకానికి ఎంపికైనందున వారికి టోకెన్లు అందించారు. ఐసీ డీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ఆవశ్యకత, పలు ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. అనం తరం కళ్ల సమస్యలు ఉన్న వారికి కళ్ళజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మంగు రమా దేవి, కామినేని లలిత, తహసీల్దార్ ఎస్.నాగమల్లేశ్వ రరావు, ఎంపీడీవో షేక్ జాకీర్ హుస్సేన్, ఎంఈవో అంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, జగనన్న సురక్ష మండల కన్వీనర్ అల్లడి రవికుమార్, నాదెండ్ల, గణపవరం సొసైటీల అధ్య క్షులు కురుకుంట్ల వెంకటరెడ్డి, మంగు ఏడుకొం డలు, గద్దె కోటయ్య, జెట్టి బొల్లయ్య, పెరుమాళ్లపల్లి వెంకటేశ్వర్లు, కోయలమూడి సాంబశివరావు, గుర్రం ఉపేంద్ర, దాట్ల విక్రమ్‌రాజు, చందవరం వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మాధవి, అప్పా పురం కార్యదర్శి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో..

బొల్లాపల్లి: జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా మండలంలోని అయ్యన్నపాలెం గ్రామ సచివా లయంలో గురువారం మెగావైద్య శిబిరం నిర్వహిం చారు. గ్రామ సర్పంచ్ పి. సాయిబాబు ఎంపీటీసీ బి.లక్ష్మీబాయిలు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. బొల్లాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి. శంకర్ నారాయణ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబి రంలో ప్రత్యేక వైద్య నిపుణులు, పీహెచ్‌సీ వైద్యులు పాల్గొని వైద్యసేవలు అందజేశారు. ఈ వైద్య శిబిరం లో 490 మందికి వైద్య చికిత్స అందజేసి, మందులు పంపిణీ చేశారు. వీరిలో పది మందికి ఆరోగ్య శ్రీ సేవలు ద్వారా వివిధ కార్పొరేట్ వైద్యశాలకు చికిత్స నిమిత్తం సిఫార్సు చేసినట్లు, ఈ మేరకు వైద్యాధికారి పి.శంకర్ నారాయణ తెలిపారు. కార్యకమంలో మద్రిపాలెం, మేకలదిన్నె సర్పంచ్‌లు జి. వెంకట రమణ, ఆర్.బంగీనాయక్, ప్రత్యేక వైద్య నిపుణులు జి. తేజ చంద్ర, జి. హారిక రెడ్డి, వైద్యులు కృష్ణానా యక్, ఎం. సాయి వినూతన్న, వైఎస్సార్ సీపీ నాయకులు ఆర్.కృష్ణానాయక్, మంత్రునాయక్, జి. శ్రీనివాసరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



అయ్యన్నపాలెంలో మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

7న మతుకుమల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

శావల్యాపురం: మండలంలోని మతుకుమల్లి గ్రామంలో ఈనెల 7వ తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇం టిలోని వారిని వైద్య ఆరోగ్య సిబ్బంది సందర్శించి 10 నుంచి 17 సంవత్సరాల లోపు వారందరి హిమోగ్లోబిన్ శాతం, 18 సంవత్సరాల దాటిని వారందరికి బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేశారన్నారు. సర్వేలో భాగంగా జ్వరం ఉన్న రోగు లకు మలేరియా, డెంగ్యూ, మూత్రంలో తేడాలు ఉన్న కాళ్ల వాపులు ఉన్న వారికి మూత్ర పరీక్షలు చేస్తారన్నారు. ఇందులో భాగంగా సచివాలయ పరి ధిలో మతుకుమల్లి, బొందిలిపాలెం గ్రామాలు ఉం డగా నివాస గృహాలు 1500 గాను 28 మంది వలం టీర్లు సారథ్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది వివిధ రకాల వైద్య పరీక్షలు 3816 మందికి చేసినట్లు చెప్పారు. 95 శాతం సర్వే పూర్తి అయిందన్నారు. ఆయనతో పాటు మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి వేముల వెంకట భాస్కర్, ఆరోగ్య కార్యకర్త శ్రీలలితా, ఎంఎల్‌హెచ్‌పీ శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఆరేపల్లిలో..

రొంపిచర్ల: మండలంలోని ఆరేపల్లి గ్రామంలో గురువారం రొంపిచర్ల ప్రాథమిక వైద్య సేవా ఆధ్వ ర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 342 రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 221 మంది మహిళ లకు, 112 మంది పురుషులకు, 9 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. 133 మందికి యూరిన్, రక్త పరీక్షలు, ఈసీజీ, డెంగ్యూ లాంటి పరీక్షలు నిర్వ హించారు. మరో 68 మందికి కంటి పరీక్షలు చేశారు. 8 మందికి మెరుగైన వైద్య చికిత్సలు అవస రమని నిర్ధారించి నరసరావుపేట వైద్యశాలకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నంద గోపాల్ రెడ్డి జనరల్ మెడిసిన్, డాక్టర్ ఎం. కిరణ్మ యి గైనకాలజిస్ట్ పాల్గొని వైద్యపరీక్షలు చేశారు.

వారితో పాటు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జగన్ నరసింహ రెడ్డి, డాక్టర్ రేవతి బాయిలు వైద్య పరీ క్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం రోగ నిర్ధారణ చేసి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమాలను తహసీల్దార్ అం కారావు, ఎంపీటీసీ మోతుకూరి వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఇర్లా వెంకటరత్నంలు సమీక్షించగా, పలు వురు వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, వలంటీర్లు పాల్గొని సేవలు అందించారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం పేదలకు వరమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానా యుడు అన్నారు. గురువారం మండలంలోని గుం టుపాలెం గ్రామసచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసం దర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లా డుతూ కార్పొరేటు వైద్యశాలల్లో సైతం పేదలకు వైద్యసేవలు అందించుతున్న ఘనత సీఎం వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ప్రజాధనంతో సామ్ముతో ఇలాంటి వైద్యశిబిరాలు నిర్వహించటం మంచి శుభాపరిణామమన్నారు. ఈవైద్య శిబిరంలో 250 మంది రోగులతో పాటు గర్భిణులు, బాలింతలు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్ర మంలో ఎంపీటీసీ సభ్యురాలు భీమని సుబ్బా యమ్మ, ఈపూరు మార్కెటు యార్డు చైర్మన్ చుం దూరి వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీ నర్ భీమని అంకారావు, కారుమంచి సొసైటీ అధ్య క్షులు బొల్లా వెంకట సాంబశివరావు, నియోజకవర్గ ప్రోగ్రాం నోడల్ అధికారి నాగపద్మజ, తహసీల్దారు షేక్ జాన్‌సైదులు, ఎంపీడీవో పేరుమీనా సీతారా మయ్య, వైద్యాధికారులు వేముల వెంకట భాస్కర్, ఆర్.రాధాకృష్ణన్, చాంద్‌బాషా, వంశీనాథ్, నటరాజ న్, సూపర్‌వైజర్లు ఏడుకొండలు, ఉమాదేవి, ఆరోగ్య కార్యకర్తలు ఎన్.నాగలక్ష్మి, ఎమ్ఎల్‌హెచ్‌పీ షీబారాణి, వైఎస్సార్ సీపీ గ్రామపార్టీ అధ్యక్షులు బోడ్డు యల్లమంద, మంగమూరి వీరాంజనేయు లు, కావూరి మాబు సుభానయ్య, పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు, గ్రామసచివా లయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కొప్పుకొండలో ..

వినుకొండ (నూజెండ్ల): దేశంలోనే ఎక్కడా లేనివి ధంగా ఏపీలో ప్రభుత్వ వైద్యరంగం విప్లవాత్మక మార్పులతో సామాన్య ప్రజలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించే దిశగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం చేపట్టడం గొప్పవిషయమని కొప్పుకొండ సర్పంచ్ కోలా వీరాంజనేయులు అన్నారు. విను కొండ రూరల్ మండలంలోని కొప్పుకొండ హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం గురువారం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో మంగాపురనాథ్, ఈవోపీఆర్‌డీ సుంద రరెడ్డి, ఏనుగుపాలెం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రామానాయక్, డాక్టర్ సౌమ్య, సాయిహాస్పటల్ డాక్టర్ సాయిప్రేమ్, ఫార్మాసిస్ట్ భరణి, సెక్రటరీ శైలేష్ కుమార్, సీహెచ్‌వోలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, 104 సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.



లింగారావుపాలెంలో వైద్య చికిత్సలు అనంతరం ఉచితంగా మందులు తీసుకుంటున్న రోగులు



లింగారావుపాలెం క్యాంపులో ఉచితంగా ఈసీజీ తీస్తున్న వైద్య సిబ్బంది



ఇర్లపాడులో చిన్నపిల్లలను పరీక్షిస్తున్న డాక్టర్ అవినాష్



అయ్యన్నపాలెంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు



గ్రామస్తుడికి బీపీ పరీక్ష చేస్తున్న వైద్య ఆరోగ్య కార్యకర్తలు



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

నూజెండ్ల మండలంలో...

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నూజెండ్ల మండలంలోని ముక్కెళ్లపాడు గ్రామంలో సర్పంచ్ సింగంశెట్టి బాల వెంకట ప్రసాద్ ఆధ్వ ర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీ క్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మాలకొండయ్య, డాక్టర్ దీపక మంజుష, గురప్పనాయుడుపాలెం సొసైటీ చైర్మన్ పారా వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు పున్నారావు, సుబ్బారావు, హెల్త్ సూపర్‌వైజర్లు, సీహెచ్‌వోలు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిఒక్కరి ఆరోగ్యానికి భరోసాగా ఉంటుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ప్రజారోగ్యానికి భరోసా - జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వినుకొండ పట్టణంలోని హనుమాన్‌నగ ర్‌లో గల అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో నిర్వహిం చిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ షేక్ దస్తగిరి, ఎంపీపీ పగడాల జయశ్రీ వెంకటరామిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పీఎస్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్లు షకీలా దస్తగిరి, చాపలమడుగు సైదా, నంది నర సింహారావు, జడ్పీకోఆప్షన్ సభ్యుడు గుండాల స్వెనోమ్, మున్సిపల్ కమిషనర్ వెంకయ్య, డాక్టర్లు, ఆరోగ్య కార్య కర్తలు, ఏఎన్‌ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



ఆరేపల్లిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ నందగోపాల్



ఆరేపల్లిలో మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది



హనుమాన్‌నగర్‌లో కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ (నూజెండ్ల): పట్టణంలోని 1వ వార్డులో కల్యాణపురి కాలనీ వద్ద ప్రభుత్వం ద్వారా విద్యుత్ మరమ్మతు పనులను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గురువారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్య విద్యుత్ సమస్య అని, ఈ సమస్య పరిష్కారానికి రాష్ట్రస్థాయిలో మన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభు త్వం ద్వారా సుమారు రూ.3 కోట్లు వినుకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రధాన సమస్యగా మారిన విద్యుత్ సమస్యను పరిష్కా రానికి, మరమ్మతు పనులు నేటి నుంచి ప్రారం భించామన్నారు. రానున్న రెండు మూడు నెల ల్లో విద్యుత్ సమస్యలను తొలగించేలా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామన్నారు. మొదట వినుకొండ పట్టణంలో మరమ్మతు పనులు పూర్తి చేసి మండలాల్లోని అన్ని గ్రామా ల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వైఎస్సార్ సీపీ నాయకులు, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

22న చంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ సొసైటీ ఎన్నిక

ఎన్నికపై సమీక్షలో అడహాక్ కమిటీ ఎన్నిక చేసిన జిల్లా కలెక్టర్



కలెక్టరేట్‌లో అధికారులు, కమిటీ సభ్యులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట: సత్తెనపల్లి నియోజకవర్గంలోని అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలోని చంద్రా లిఫ్ట్ ఇరిగేషన్ సొసైటీకి ఈనెల 22న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. దీని కోసం అడ్‌హాక్ కమిటీ చైర్మన్‌గా బి.నరసింహా రావు, వైస్‌చైర్మన్‌గా మేక సాంబశివరావులను తాత్కాలికంగా ఎన్నిక చేశారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అధ్యక్ష తన చంద్రా లిఫ్ట్ ఇరిగేషన్ సొసైటీ ఎన్నికలపై సమీక్ష చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఈనెల 22న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నా రు. తదుపరి చర్యలు ఏపీ ఎస్ఐడీసీ ఎగ్జిక్యూ టివ్ ఇంజినీర్, అచ్చంపేట ఎమ్మార్వో కలిసి ఎన్నికలకు కావల్సిన చర్యలు తీసుకోనున్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ఎంఆర్ కల్పశ్రీ, డీఆర్వో కె.వినాయేకం పాల్గొన్నారు.

సమన్వయంతోనే మండల అభివృద్ధి



నరసరావుపేట రూరల్: మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం తో పనిచేయాలని ఎంపీపీ మూరబోయిన సుబ్బాయమ్మ తెలిపారు. మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం లో ప్రభుత్వ అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. సమావేశంలో ఐ.కె.పి. ఏపీఎం భరత్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని 1942 డ్వాక్రా సంఘాలకు రూ.40 కోట్లు బ్యాంక్ రుణాలు అందజేసినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రతినెలా రెండుసార్లు వైద్యులు గ్రామాన్ని సందర్శిస్తారని మెడికల్ ఆఫీసర్ మమతా తెలిపారు. జగనన్న తోడు కార్యక్రమంలో 743 మందికి రూ.74 లక్షల ఆర్థికసాయాన్ని రుణంగా అందజేసినట్టు వివ రించారు. జలజీవన్ మిషన్ పథకంలో నియోజ వర్గంలోని అన్ని పనులకు ఒకే ప్యాకేజీగా ఏర్పాటుచేస్తున్నట్టు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ యాసిన్ తెలిపారు. బసికాపురంలో జలజీవన్ మిషన్‌లో చేపట్టిన పనులు నాసిరకంగా ఉన్నా యని ఎంపీటీసీ వంపుగుడి జాన్ తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ ఎస్.వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీని వాసరావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రేషన్‌లో రూ.16 లకే గోధుమ పిండి ప్యాకెట్

- ముఖ్యమంత్రి నిర్ణయం హర్షణీయం
- చినతురకపాలెంలో రేషన్ దుకాణంలో పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర గోపిరెడ్డి

నరసరావుపేట: రాష్ట్రంలోని పేదలకు తక్కువ ధరకు తెలుపు రేషన్ కార్డులు ద్వారా అధిక పోషకాలతో కూడిన నాణ్యమైన గోధుమపిండిని పంపిణీ చేయాలని ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్ష ణీయమని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని చినతురకపాలెం గ్రామంలో ఎండీయూ వాహనం ద్వారా ఫోర్టిఫైడ్ ఆటా పాకెట్ల పంపిణీని ప్రారంభించారు. ఈనెల నుంచి నియోజ కవర్గంలోని గ్రామాల్లో గల కార్డుదారులకు ఒక కేజీ చొప్పున కేజీ ఒక్కింటికీ రూ.16లకు గోధుమపిండి అంది స్తుందన్నారు. బహిరంగ మార్కెట్‌లో గోధుమపిండి కేజీ పాకెట్ రూ.60లు నుంచి రూ.70లు వరకు ధర పలుకు తుందన్నారు. అలాగే అరకేజీ పంచదార రూ.17లకే అంద జేస్తుందన్నారు.కార్డుదారులు అందరూ సద్వినియోగ చేసు కోవాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజు సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ ఇయం.స్వామి, జెడ్పీటీసీ సభ్యుడు పి.చిట్టిబాబు, ఎంపీపీ మోరబోయిన శ్రీనివాసరావు, మం డల అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాసరావు, పౌరసరఫరాల శాఖ డీటీ కొండారెడ్డి పాల్గొన్నారు



కార్డుదారునికి గోధుమపిండి ప్యాకెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి